


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 4 సెప్టెంబర్ 2025 6 పేజీలు





## అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలి

### - కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను తక్షణమే ప్రారంభించి శరవేగంగా పూర్తి చేయించాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీమ్గల్ మున్సిపల్ పట్టణాలలో డబుల్ బెడ్ రూం ఇళ్లకు సంబంధించిన పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి అధికారులతో ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్ రూం ఇళ్ల అసంపూర్తి పనులు, ఇతర పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చే నాటికే సాధ్యమైనంత వరకు పెండింగ్ పనులను పూర్తి చేసి, ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని సూచించారు. అర్బన్ ఏరియాలలో పెండింగ్‌లో ఉన్న రెండు పడక గదుల ఇళ్ల సదుపాయాల కల్పన పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ కనెక్షన్లు, మంచినీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పన పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే, ఇందిరమ్మ (మిగతా 2లో)

### నేడు జిల్లాకు

## సీఎం రేవంత్ రెడ్డి రాక

### - భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించనున్న ముఖ్యమంత్రి

### - జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఈనెల 4 వ తేదీ గురువారం నాడు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పర్యటించనున్న జిల్లాలోని వివిధ ప్రాంతాలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్. తాడ్వాయి మండలం ఎర్రపహాడ్ వద్ద ముఖ్యమంత్రి హెలిక్యాప్టర్ దిగేందుకు ఏర్పాటు చేసిన హెలిపాడ్‌ను పరిశీలించి ఇన్చార్జిలుగా చూసుకోవాలని ఆర్డీవో కామారెడ్డి, తహసిల్దార్ తాడ్వాయిలకు సూచించారు. అనంతరం లింగంపేట్ మండలంలో దెబ్బతిన్న లింగం పల్లి కుర్దు వంతెనను పరిశీలించి ముఖ్యమంత్రి వచ్చే సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని, వరద వల్ల బ్రిడ్జికి కలిగిన డామేజ్‌ను చూపించేలా బాధ్యతలు చూసుకోవా లని ఎల్లారెడ్డి ఆర్డీవో (మిగతా 2లో)



## వరద బాధితులకు భరోసా

### - వరద ప్రాంతాల పరిశీలనలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**సూర్య- నవీపేట్**

భారీ వర్షాల వల్ల ముంపుకు గురైన ప్రాంతాలను బుధవారం స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ముంపుకు గురైన గోదావరి పరివాహక ప్రాంతాలైన నాళేశ్వర్, తుంగి ని, బినోల గ్రామాలతో పాటు నిజాంపూర్, లింగా పూర్ గ్రామాలలో వరద నీటిలో మునిగిన పంట పొలాలను, వరద ప్రవాహానికి కొట్టుకపోయిన రహదారులను పరిశీలించారు. ముంపు (మిగతా 2లో)

### దమ్ముంటే కేంద్రం ప్రభుత్వం నుంచి

## నిధులు తీసుకురా ఎం పి అర్వింద్..

### - బి ఆర్ ఎస్,బీజేపీ ఒక్కటే

### - వరద బాధితులకు అండగా ఉంటాం

### - నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిది**

గత నెల 28 న భారీ వర్షాలు పడడంతో ధర్పల్లి మండలం లోని వాడి గ్రామనికి పెద్ద ఎత్తున వరద వచ్చి చాలా అస్తి నష్టం జరిగింది. దొంగలు పడ్డక కుక్కలు మొరిగినట్లు అంత అయిపోనంక వాడి గ్రామానికి వెళ్లి ఎం పి అర్వింద్ వెళ్లి, రాష్ట్ర ప్రభుత్వం పైన బురద చల్లడం మంచిది కాదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. వరద నష్టం పైన పంట, కరెంట్, ఇరిగేషన్, రోడ్డు ఎంత నష్టం జరిగిందో (మిగతా 2లో)



## ఎరువుల గోడౌన్, పల్లె దవాఖానను తనిఖీ చేసిన కలెక్టర్



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జక్రాన్ పల్లి, డిచ్పల్లి మండలాల్లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. డిచ్పల్లి మండలం నడిపల్లి గ్రామంలోని పల్లె దవాఖానాను సందర్శించిన కలెక్టర్, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ జక్రాన్పల్లి మండలం పడకల్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువుల (మిగతా 2లో)

# దమ్ముంటే కేంద్రం ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురా ఎం పి అర్వింద్..

**(మొదటి పేజీ తరువాయి)**

అంచనా వేసి కేంద్రానికి పంపుతమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. అపుడు నీకు దమ్ము వుంటే కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి నష్ట పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. నిజామాబాదు నియోజకవర్గం సిరికొండ,ధర్పల్లి మండలంలోని పెద్ద వాల్గొట్, చిన్న వాల్గొట్, కొండూరు, గాడ్కోల్, పాకాల,తుంపల్లి, వాడి, నడిమి తండా వరద భాదితులను నిజామాబాద్ రూరల్ డాక్టర్ భూపతి రెడ్డి పరామర్శించారు. వరద భాదితులను అందరిని ఆదుకుంటున్నామని, వారికి నిత్యావసర వస్తువులు బియ్యం, పప్పులు, బట్టలు ఇస్తున్నామని అన్నారు. ఇండ్లు కూలిపోయినవారి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. వరద భాదితులను అన్ని విధాలుగా ఆదుకోంటామని అన్నారు.ఇప్పటికి అన్ని శాఖల అధికారులు ప్రాథమికంగా వరద నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వనికి పంపించారాని అన్నారు.నష్టం పరిహారం రాగానే భాధితులకీ ఇస్తామని అన్నారు. గ్రామాల్లోని వరద భాదితులను ప్రతి ఒక్కరిని మాట్లాడిస్తు, వారికి ధైర్యం చెప్పారు, అన్ని రకాలుగా ఆదుకుంటా మని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట పీసీసీ డెలికెట్ శేఖర్ గౌడ్,డీసీసీ డెలికెట్ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, రవి, బాలరాజ్, మాజీ ఎంపీటీసీ ఎర్రన్న, నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్,సీనియర్ నాయకులు రాజారెడ్డి, సాయిలు, రాము,ప్రవీణ్ రెడ్డి,వివిధ గ్రామం శాఖ అధ్యక్షులు నర్సారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కిషోర్, శ్రీధర్,కాంగ్రెస్ కార్యకర్తలు,వివిధశాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంక్సాపూర్‌లో పలు కుటుంబాలకు పరామర్శ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలో ఇటీవల పలువురు మరణించడంతో బాధిత కుటుంబాలను బాల్కొండ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి పరామర్శించారు .బిజెపి నాయకులైన ఆర్మూర్ జనార్ధన్ మోహన్ వాళ్ల అమ్మ మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఇదే గ్రామానికి చెందిన బోడోల్ల రాజు నానమ్మ చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఇదే గ్రామానికి చెందిన బబ్బూర్ రమేష్ సంతోష్ వాళ్ల తండ్రి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబాలకు మనో ధైర్యాన్ని చెప్పారు. ఈయన వెంట బిజెపి మండల అధ్యక్షుడు బేల్దారి నవీన్, అసెంబ్లీ కన్వీనర్ మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి నోముల నర్సారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి భానుచందర్, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి ,రాజు, మధు, చెడిమల మోహన్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఎస్సై కి సన్మానించిన గణేష్ మండలి సభ్యులు

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని మాగి గ్రామంలో నిజాంసాగర్ ఎస్సై శివ కుమార్, గ్రామ పోలీస్ అధికారి కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్ లను హనుమాన్ గణేష్ మండలి కమిటీ సభ్యులు బుధవారం శాలువాలు కప్పి సన్మానించారు.గణేష్ మండలి సభ్యుల ఆహ్వానం మేరకు గ్రామంలోని గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ గ్రామంలో గణేష్ నిమజ్జనాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని గణేష్ మండలి సభ్యులకు, గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెంగారం శ్రీనివాస్, కురుమ దుర్గేష్, మామిళ్ల సాయికిరణ్, చికోటి సాకేత్, పెద్దోళ్ళ వినోద్, మామిళ్ల హరీష్, మామిళ్ళ కుమార్, రాజం గంగారం, కమ్మరి కత్త దినేష్, లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సత్ప్రవర్తన కలిగి ఉండాలి

**- సీఐ శ్రీనివాస్**

**సూర్య- నవీపేట్**



పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్లు గణేష్ నిమజ్జన వేడుకలు పూర్తయ్యే వరకు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలని రూరల్ సిఐ శ్రీనివాస్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో గణేష్ నిమజ్జన వేడుకల సందర్భంగా మండలంలో గల రౌడీ షీటర్లను బుధవారం పోలీస్ స్టేషన్ కు పిలిపించి గణేష్ నిమజ్జన వేడుకల సందర్భంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకూడదని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ. నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్ లందరిని స్టేషన్ రప్పించి ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగిందని తెలిపారు. మీ ప్రవర్తన మార్చుకొని సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక ఎస్సై సిహెచ్ తిరుపతి పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**సూర్య- బిక్కనూర్**



వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక గురునానక్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద బుధవారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, వినాయక మండపం వద్ద అన్నదానాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు గురు నానక్ యూత్ క్లబ్ సభ్యులు, పట్టణవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## నిజామాబాద్‌లో వీడియో జర్నలిస్టుల కమిటీ ఏకగ్రీవం

**సూర్య ఇందూర్**

నిజామాబాద్ వీడియో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో జనరల్ బాడీ సమావేశం జరిగింది. అసోసియేషన్ అధ్యక్షుడు రవి చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వీడియో జర్నలిస్టుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా 99 టీవీకి చెందిన పెరుమాండ్ల నగేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఏబీఎన్ ప్రతినిధి పులి అనిల్, కోశాధికారిగా ఐ న్యూస్‌కి చెందిన పి.శ్రీకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కే6 ప్రతినిధి అభిలాష్, వైస్ ప్రెసిడెంట్‌గా టీవీ9కి చెందిన మామిడాల అరవింద్, జాయింట్ సెక్రటరీగా సాక్షి టీవీ ప్రతినిధి బొడ్డుల సాయి కిరణ్లను ఎన్నుకున్నారు.ఇక మిగతా సభ్యులను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికల్లో ఐకమత్యం, సహకారం ప్రతిఫలించిందని సభ్యులు తెలిపారు

## మాజీ ఎమ్మెల్సీ ని మర్యాదపూర్వకంగా కలిసిన మోటడి రెడ్డి పట్టణ కార్యవర్గం

**సూర్య ఇందూర్**

నిజామాబాద్ పట్టణ మొటడి రెడ్డి సంక్షేమ సంఘం నూతనంగా ఏర్పడిన కార్యవర్గ సంఘ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ అరికెల నరసారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా అరికెలా నర్సారెడ్డి మాట్లాడుతూ తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని జిల్లాలో ఉన్న అందర్నీ కలుపుకొని ముందుకు పోవాలని సూచించారు. జిల్లా రెడ్డి బంధువులకు ఎటువంటి సహకారం కావాలన్నా తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అయిన గాదరి సంజీవరెడ్డి, మోతె నవీన్ రెడ్డి అరికెల నర్సారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి, సంఘ సభ్యులు వినోద్ రెడ్డి, గంగారెడ్డి, సుభాష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**

ఇళ్ల గ్రౌండింగ్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. మంజూరీ తెలుపబడిన లబ్ధిదారులు అందరూ తక్షణమే మార్కింగ్ చేసుకుని ఇంటి నిర్మాణం చేపట్టేలా చొరవ చూపాలని అన్నారు. లబ్దిదారులకు ఐకేపీ, మెప్మా ద్వారా విరివిరిగా రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడీ సెంటర్ల భవనాల నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఒక్కో శాఖ వారీగా పనుల ప్రగతిని కలెక్టర్ సమీక్షిస్తూ, అధికారులకు సూచనలు చేశారు. సమీక్షలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి రాక

**(మొదటి పేజీ తరువాయి)**

పార్థసింహారెడ్డికి సూచించారు.లింగంపేట్ మండలం బుడిగిడా గ్రామంలో దెబ్బతిన్న వరి పంటను పరిశీలించి ముఖ్యమంత్రికి జిల్లాలో నష్టపోయిన పంటల వివరాలు తెలపాలని వ్యవసాయ అధికారులకు సూచనలు చేశారు. అనంతరం కామరెడ్డి పట్టణంలోని జి ఆర్ కాలనీలో పర్యటించి సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.. కలెక్టరేట్ లో ముఖ్యమంత్రి నిర్వహించనున్న జిల్లా అధికారులతో వరదలపై సమీక్ష, ఫోటో ఎగ్జిబిషన్, ఏర్పాట్లను పరిశీలించి పరిశీలించి ముఖ్యమంత్రి కార్యక్రమం సాఫీగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు ఎస్పీ చైతన్యరెడ్డి , జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్,ఆర్ అండ్ బి, మున్సిపాలిటీ, వ్యవసాయ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎరువుల గోడౌన్, పల్లె దవాఖానను తనిఖీ చేసిన కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి)**

గోడౌన్ ను తనిఖీ చేశారు. గిడ్డంగిలో నిలువ ఉన్న ఎరువులను పరిశీలించారు. ఈ సీజన్ లో ఇంకా ఎంత మొత్తంలో యూరియా ఎరువుల అవసరం పడుతుందని ఆరా తీశారు. స్టాక్ కొంత మిగిలి ఉండగానే, ఇండెంట్ పెట్టి కొత్త స్టాక్ తెప్పించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి దేవికకు సూచించారు. ప్రస్తుత ఖరీఫ్ తరహాలోనే వచ్చే యాసంగి సీజన్ కు సంబంధించి కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. కాగా, పడకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి గురించి కలెక్టర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్ ను అడిగి తెలుసుకున్నారు. ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు అందరూ నిర్మాణాలు చేపట్టేలా క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## వరద బాధితులకు భరోసా..

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రాంతాల ప్రజలు, రైతులు వరదల వల్ల కలిగిన ఇబ్బందులు, నష్టాలను ఆయన దృష్టికి తీసుకెళ్లి ఆదుకోవాలని కోరినారు. వరదల వల్ల జరిగిన నష్టాన్ని అధికారులతో అంచనా వేయించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి భరోసా కల్పించారు. ముంపుకు గురైన పంట పొలాల వివరాలను సేకరించి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి అందజేయాలని, ధ్వంసమైన రహదారులు, విద్యుత్తు స్తంభాలకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గతంలో ఎన్నడు లేని విధంగా ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ కు వరద పోటెత్తడంతో గోదావరి నది పరివాహక ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని అన్నారు. రైతులు అధైర్య పడవద్దని, ప్రభుత్వం తరుపున అన్ని విధాల ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ముంపు బారిన పడిన పంట పొలాలు, రహదారులతో పాటు విద్యుత్తు సమస్యలను సంబంధిత అధికారులు అంచనా వేసి పరిష్కరించేందుకు సమగ్ర నివేదికను ప్రభుత్వానికి చేరవేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగిటి రామచందర్, తాహసిల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో నాగనాథ్, వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ తో వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుర్తింపు లేదు

## - అసంతృప్తితో ఎమ్మెల్యే పర్యటనకు దూరం

**సూర్య- నవీపేట్**

గత అసెంబ్లీ ఎన్నికలలో స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం రాత్రి పగలనక కష్టపడి ఎమ్మెల్యేగా సుదర్శన్ రెడ్డిని గెలిపించుకుంటే ఆయనకు ప్రధాన అనుచరు డుగా కొనసాగుతున్న మండల నాయకుడు ఆయన వద్ద తమకు సమూచిత స్థానం లభించకుండా చేస్తున్నాడనే అసంతృప్తితో ఆవేదన వ్యక్తం చేస్తూ బుధవారం మండలంలో గల ముంపు ప్రాంతాల లో పర్యటించిన ఎమ్మెల్యే కార్యక్రమానికి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దూరంగా ఉన్నారు. తను ఒంటెద్దు పోకడలతో మండలంలో కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు. నూతన రేషన్ కార్డుల పంపిణీకి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రావలసి ఉండగా అనివార్య కారణాలవల్ల




రాకపోవడంతో ఎలాంటి పదవులు లేని ఒకరిద్దరు అధికారిక కార్యక్రమంలో పాల్గొని అధికారులను కాదని లబ్ధిదారులకు రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయడంపై అక్కడే ఉన్న కొంతమంది పార్టీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తన అక్రమ వ్యాపారం సజావుగా కొనసాగడం కోసం సొంత పార్టీ నాయకులను, కార్యకర్తలను కాదని ఇతర పార్టీ నాయకులకు సహకరిస్తుండడంతో గ్రామంలో పరువు పోతుందని వాగ్వాదానికి దిగిన ఇంకొద్ది మంది నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెళ్లిపోయారు. ఇలా చేయడం వల్ల ఎమ్మెల్యేకు, కార్యకర్తలకు మధ్య దూరం పెరిగిపోతుందని, ఒక దిక్కు తన వయసును లెక్కచేయకుండా నియోజకవర్గంలో ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సాధక, బాధలు తెలుసుకుంటూ ప్రజల సంక్షేమం కోసం మాజీ మంత్రివర్యులు నియోజకవర్గం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాటుపడుతుంటే నాయకుల మధ్య అంతర్గత కుమ్ములాటలు కొనసాగుతున్నాయి. ఇవి ఇలాగే కొనసాగితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ పరిస్థితి, మా గెలుపు పరిస్థితి ఏంటని అధికార పార్టీ తరపున పోటీలో నిలవడానికి భయపడుతున్నారు. ఈ అంతర్గత కుమ్ములాటలు ఇతర పరిణామాలకు దారి తీయకముందే ఎమ్మెల్యే కల్పించుకొని ముగింపు పలకాలని పార్టీ నాయకులు కోరుతున్నారు.

## నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### - బైరాపూర్ రవీందర్ గౌడ్

**సూర్య బాన్సువాడ రూరల్**



మైనార్టీ గురుకులాల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగులకు పనికి సమాన వేతనం ఇవ్వాలని,గత రెండు నెలలుగా వేతనాలు విడుదల చేయలేదని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను గుర్తించి, E.S.I & E.P.F సౌకర్యాలు ఈ నెల నుంచే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెగ్యులర్ ఉద్యోగులకు నెల నెల లక్షల్లో జీతాలు సమయానికి అందు తుంటే, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను నిర్లక్ష్యం చేయడం అన్యాయం అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయా ల్లో ఎక్కువ మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే పనిచేస్తు న్నారనీ,వారికి వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయ డం సరైంది కాదన్నారు.నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే రాష్ట్ర వ్యాప్తంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు బంద్ కు పిలుపు నివ్వకతప్పదుఅనిహెచ్చరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి, వెంటనే మైనార్టీ గురు కులాలకు నిధులు విడుదల చేసి,రెండు నెలలుగా నిలిచిపోయిన జీతాలను ఉద్యోగులకు అందజేయాలని కోరారు .లేకపోతే (A.I.S.B) విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మైనార్టీ గురు కులాల నాన్ టీచింగ్ ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని స్పష్టం చేశారు.

## ప్రతి ఒక్కరూ గురువులను గౌరవించాలి

### -జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**



ప్రతి ఒక్కరూ తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను గౌరవించాలని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. బుధవారం మండలంలోని తిప్పాపూర్ లో వ్యాస పౌర్ణమి పురస్కరించుకొని తపస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ వ్యాస మహర్షి జయంతిని పురస్కరించుకొని గురువులను సన్మానించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షుడు పుల్గం రాఘవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సిద్ధిరాములు, ఆలయ కమిటీ చైర్మన్ భూమయ్య, నర్సారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గడ్డం యాదగిరి, ఉపాధ్యాయులు వాణిశ్రీ ఉమారాణి,నర్సింహారెడ్డి, విష్ణు ప్రియ,రాఘవరెడ్డి, సురేష్, అజ్జు,నందినీ విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఎంపీ సురేష్ సెట్కర్ ను కలిసిన శ్రావణి దేవేందర్ రెడ్డి

**సూర్య బాన్సువాడ రూరల్**



జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్‌ను హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో బుధవారం బోర్లం గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యు రాలు శ్రీమతి శ్రావణి దేవేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కుటుంబసభ్యుల తోకలిసికలుసు కున్నారు.ఈ సందర్భంగా ఆమె ఎంపీకి ఘనసన్మానంచేశారు .శాలువా,బొకే, మెమెంటో అందజేశారు.ఈ సందర్భం గా శ్రావణి దేవేందర్ రెడ్డి గ్రామంలోని శ్రీ ఆది బసవేశ్వర ఆల య అభివృద్ధి కోసం మౌలిక వసతులు కల్పిం చాల్సిందిగా ఎంపీకి వినతి పత్రం అందజేశారు. గతంలో అసంపూర్తిగా మిగిలి పోయిన కొన్ని కుల సంఘాల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ స్పందిస్తూ గ్రామా భివృద్ధికి ఎల్లప్పుడూ సహకరి స్తానని, ఆలయ అభివృద్ధి సహా భవనాల నిర్మాణానికి నిధులు సమకూర్చుతానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు కృషి గురించి చేయాలని,త్వరలోజరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించాలనేలక్ష్యంతో ముందుకు సాగాలని ఎంపీ సూచించా రు.కార్యక్ర మంలో బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయ కులు పెద్ద పట్లోళ్ల దేవేందర్ రెడ్డి, మాస్టర్ పట్లోళ్ల నిశాంత్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు కాదిరెడ్డి సాయి కిరణ్ (చిన్ను), గుజ్జరి రంజిత్ కుమార్, బోర్లం జామా మస్జిద్ సెక్రటరీ సయ్యద్ మంజూర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడా పోటీలు

**సూర్య నసురుల్లాబాద్**




మేరా యువ భారత్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని దుర్కి గ్రామం లోని గిరిజన బాలికల గురుకుల పాఠశా లలో క్రీడా పోటీలు ఘనంగా నిర్వహిం చారు.వర్షం కారణంగా ఆగస్టు29న జరగాల్సిన ఈకార్య క్రమాన్ని బుధ వారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ హాకీ దిగ్విజం ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించు కుని ప్రతి ఏడాది జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నా మన్నారు.టగ్గాఫ్ వార్, కబడ్డీ,చెస్ పోటీలను నిర్వహిం చి విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడలు ఆడడం,వ్యాయామం చేయడం, యోగా సాధన చేయడం ద్వారా ఆరో గ్యంగా ఉండటమే కాకుండా ఫిట్ ఇండియాను నిర్మించడమే మేరా యువ భారత్ ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారతదేశం ఒలిం పిక్స్‌లో పతకాల సాధనలో వెనుకబడి ఉండడం విచారకర మని పేర్కొన్నారు.యువతరం క్రీడల్లో రాణించి దేశాని కి గౌరవం తీసుకు రావాలని పిలుపునిచ్చారు .ప్రభుత్వం కూడా క్రీడాకారులను ప్రోత్సహించేలా మరింత కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్యామలా దేవి, వైస్ ప్రిన్సిపాల్ దుర్గా రాణి,దీపికా, పి.ఈ.టి ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఐ డి హెచ్ పథకం కింద కూరగాయలు వేసే రైతులకి రాయితీ

**సూర్య వేల్పూర్**

ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల కూరగాయ పంటలు అనగా టమాటా, మిరప, వంకాయ, బెండ, చిక్కుడు రకాలు,తీగజాతి మరియు తదితర కూరగాయలు పండించే రైతులు 40% రాయితీ కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారులు తెలిపారు. దీనికిగాను ఎకరానికి 9600/-ఉద్యానవన శాఖ ద్వారా రాయితీ లభిస్తుంది అన్నారు.అలాగే ఉల్లి వేసే రైతులు కూడా 40% రాయితీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు తెలిపారు.దరఖాస్తు కి కావాల్సిన పత్రా లు పట్టా పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్ బ్యాంకు ఖాతా జిరాక్స్ ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో సుధీర్ రాజ్ మోర్తాడు డివిజన్ ఉద్యాన వన ఎక్స్టెన్షన్ అధికారి కీ సంప్రదించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 9440728403 కు సంప్రదించాలన్నారు

## గణేష్ నిమజ్జనంలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**సూర్య వేల్పూర్**

గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసులు అన్ని రకాల చర్యలకు సిద్ధంగా ఉన్నట్లు సీఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు . అంతే కాకుండా ఉత్సవాల సమయంలో సౌండ్ పరిమితిని మించడం వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతోందని, ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆర్మూర్ సర్కిల్ సిఐ శ్రీధర్ రెడ్డి గారు పేర్కొన్నారు.ఉత్సవాల సందర్భంగా డీజే సౌండ్ పరిమితిని మించడం, మద్యం సేవించడం, అల్లర్లు చేయడం వంటి చట్టవిరుద్ధ చర్యలు ఎవరు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి అని మన ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డితెలిపారు.ప్రజలు గణేష్ ఉత్సవాలను భక్తి భావంతో, సాంప్రదాయబద్ధంగా మరియు శాంతియుతంగా జరుపుకోవాలని పోలీసులు సూచించారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడేందుకు అందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య మాక్లూర్**

మండలంలోని దాస్ నగర్ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో యూజీ సబ్జెక్టులకు సంబంధించి అతిథి అధ్యాపకుల ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు.కెమిస్ట్రీ సబ్జెక్టులకు సంబంధించి (2), ఇంగ్లీష్ (1), గణితం (1) చొప్పున పోస్టులు ఖాళీలు ఉన్నాయన్నారు.ఆసక్తి కలిగిన వారు సంబంధిత పీజీ సబ్జెక్టుల్లో కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత పొంది ఉండాలన్నారు. నెట్, సెట్,పీహెచ్ డి అర్హత ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు.అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటా, సంబంధిత ధ్రువపత్రాలతో సెప్టెంబర్ 6వ,తేదీన ఇంటర్వ్యూ,డెమో క్లాస్కు మహిళా డిగ్రీ కళాశాలలో హాజరు కావాలన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించిన మూడు డీజే లు సీజ్

**సూర్య రెంజల్**




గణేష్ నిమజ్జనం ఉత్సవాలలో నిబంధనలను ఉల్లంఘించిన మూడు డీజే లను సీజ్ చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళితే రెంజల్ మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో గణేష్ నిమజ్జనం ఉత్సవాలు నిర్వహించే సమయంలో నియమ నిబంధనలు ఉల్లంఘించిన మూడు డీజేలు పెట్టడంతో వాటిని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. రాబోయే వినాయక నిమజ్జన ఉత్సవాలలో మండప నిర్వాకులు కూడా డీజే లను పెట్టుకోవద్దని, పోలీసులు సూచనలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ

**సూర్య వేల్పూర్**




వేల్పూర్ మండలం మోతే గ్రామంలో కొత్తగా రేషన్ కార్డులు మంజూరైన లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం నూతన రేషన్ కార్డులతో సన్నబియ్యం లబ్ధిదారులకు అందజే శారు.ఈ సంద ర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్, కు కృతజ్ఞతలు తెలిపా రు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు భగవాన్ దాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేష్, రాజేందర్, రవికాంత్, గంగాధర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాలజ్ గణపతిని దర్శించుకున్న – అర్బన్ ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులో కొలువుదీరిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన పాలజ్ కర్ర గణపతిని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ దర్శించుకొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్వజనిక్ గణేష్ మండలి ఆలయ పూజారులు ఎమ్మెల్యే కి పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికి సన్మానించడం జరిగింది.





అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు"కర్ర గణపతి ఆలయం నేటికీ ఎన్నో తారాలుగా భక్తుల నమ్మకానికి కేంద్రబిందువుగా నిలుస్తూ ఏడు దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ పవిత్ర క్షేత్రం భక్తుల ఆకాంక్షలను కోరికలను తీరుస్తుందని అన్నారు. పాలజ్ ప్రాంతంలో ఏడు దశబ్దాల క్రితం విషవ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మన నిర్మల్ జిల్లా కొయ్యబొమ్మల కళాకారుడుచే ఒకే చెక్కతో గణపతి తయారు చేసి పూజించడం అది దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందడం గర్వకారణం అన్నారు. కర్ర గణపతి ఆలయానికి గొప్ప చరిత్ర ఉందని అన్నారు గణపతిని 11 రోజులు భక్తి శ్రద్దలతో పూజిస్తే ఎటువంటి విషవ్యాధులు దరికి చేరవని ప్రజల విశ్వసం అన్నారు. ప్రజలు భక్తి శ్రద్దలతో కర్రగణపతిని పూజించి నిమజ్జనం చేయకుండా ఊరేగించి ఒక గదిలో భద్రపరచడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. కర్ర గణపతి ఆశీర్వాదంతో దేశ & రాష్ట్ర ప్రజలదరు సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని రైతులకు అనుకూల వర్షాలు పడి పాడి పంటలు బాగా పండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 5న జీ.పీ.ఓ లకు నియామక పత్రాలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఈ నెల 5 వ తేదీన హైదరాబాద్ లోని హైటెక్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గ్రామ పాలన అధికారుల(జీపీఓ)కు నియామకపత్రాలు అందజేయబడతాయని, జీపీఓ లుగా ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్ కు వచ్చేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ సూచించారు. జీపీఓ అభ్యర్థులు హైదరాబాద్ వెళ్ళడానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ మాట్లాడుతూ, జీపీఓలుగా ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్న దృష్ట్యా, అభ్యర్థులకు ముందస్తు సమాచారం అందించి




హైదరాబాద్ సకాలంలో చేరుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని ఆదేశించారు. నియామకాలకు సంబంధించిన సమాచారాన్ని జిల్లాకు చెందిన మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేల కు కూడా తెలియజేయాలన్నారు. వీ.సీ అనంతరం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా నుండి 301 మంది జీపీఓ లుగా ఎంపికయ్యారని, వీరిని 5వ తేదీన హైదరాబాద్ కు ప్రత్యేక బస్సులలో తరలించేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు. నిజామాబాద్ డివిజనల్ కు చెందిన వారు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానం నుండి, ఆర్మూర్ డివిజన్ వారు ఆర్మూర్ తహసీల్దార్ కార్యాలయం నుండి, బోధన్ డివిజన్ కు చెందిన వారు బోధన్ తహసీల్దార్ కార్యాలయం నుండి బయలుదేరి వెళ్తారని వివరించారు. కాగా, జీపీఓ అభ్యర్థులు అందరూ 5వ తేదీన ఉదయం 7.00 గంటల వరకు పైన పేర్కొన్న ప్రాంతాలకు చేరుకోవాలని, అక్కడి నుండి ప్రత్యేక బస్సులలో వారిని హైదరాబాద్ కు తీసుకెళ్లడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ పాల్గొన్నారు.

## సిద్ధార్థ విద్యాలయంలో ఘనంగా వినాయక నిమజ్జనం

**సూర్య- బిక్కనూర్**




వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక సిద్ధార్థ విద్యాలయంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భక్తిశ్రద్ధలతో భక్తి గీతాలు, భజనలు చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బండి సుధాకర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు దేశ సంప్రదాయాలను వివరించేందుకు, పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్టించి 8 రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయక శోభాయాత్రను ప్రారంభించడం జరిగిందని, సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వాహణ

**సూర్య. బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలోని కిష్టాపూర్ గ్రామంలో హనుమాన్ గణేష్ మండలి ఆధ్వర్యంలో బుధవారం రోజు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ఉదయం నుండి భజనలు కీర్తనలతో పూజలు నిర్వహించడం జరిగిందని కమిటీ అధ్యక్షుడు అట్కరి దత్తు తెలిపారు. అన్నదానానికి దాతలుగా ముందుకు వచ్చినటువంటి సభ్యులను కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదలను అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నర్సారెడ్డి, బ్రహ్మాచారి, అశోక్, రాము తదితరులు ఉన్నారు.

## ఈ నెల 7 న రాహు గ్రస్త చంద్రగ్రహణం

**సూర్య మోర్తాడ్**



ఈనెల 7న ఆదివారం రాహు గ్రస్త చంద్రగ్రహణం ఏర్పడనుందని, దానికి అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, మోర్తాడ్ మండలం పాలెం గ్రామం ప్రముఖ జ్యోతిష్య పండితుడు రాష్ట్ర ప్రభుత్వ బంగారు నంది అవార్డు గ్రహీత రంజిత్ కుమార్ శర్మ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు వివరాలను వెల్లడించారు. భాద్రపద శుద్ధ పౌర్ణమి రోజున రాత్రి 9 గంటల 54 నిమిషాల నుండి అర్ధరాత్రి ఒంటి గంట 26 నిమిషాల వరకు చంద్రగ్ర హణం ఉంటుందని తెలిపారు. ఈ యొక్క గ్రహణం మన దేశంతో పాటు అమెరికా, సింగపూర్, జర్మనీ, చైనా, ఆస్ట్రేలియా దేశాల్లో కూడా సంభవి స్తుందన్నారు. కాబట్టి గ్రహణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆలయాలను ముందుగానే మూసివేస్తారన్నారు. భోజనాలు మాత్రం మధ్యాహ్నం ఒంటిగంటలోపే పూర్తి చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేయకూ డదని సూచించారు. చంద్రగ్రహణం కుంభరాశిలో వస్తున్నందున ఆ రాశి కి చెందినవారు గ్రహణం చూడకూడదన్నారు. మర్నాడు ఉదయం ఆలయాల దర్శనం చేసుకున్న అనంతరం భోజనం చేయావచ్చునని సూచించారు.

## పోచంపల్లిలో అన్నప్రసాద కార్యక్రమం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం మహిళలు మంగళహారతులతో స్వామివారిని కొలిచి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించి సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. గత 20 సంవత్సరాల నుండి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఈనెల 17 నుండి మండల స్థాయి క్రీడలు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోఈనెల 17 నుంచి 19 వరకు మండలస్థాయి ఉన్నత పాఠశాలల క్రీడాపోటీలు జరుపనున్నట్లు క్రీడల కన్వీనర్ రాజన్న, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.రాజేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు జూనియర్స్, సబ్ జూనియర్స్ స్థాయిలో బాలికలు, బాలుర విభాగాలలో నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.

## కామారెడ్డి వరద బాధితులకు సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెూమియోపతి నివారణ మందులు పంపిణీ

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**




సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల కామారెడ్డిలో సంభవి ంచి నటువంటి వరద బాధితు లకు ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటర మణారెడ్డి సహకా రంతో సహస్ర ఫౌండేషన్ చైర్మన్ హెూమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకాని శివప్రసాద్ వారు పట్టణ కేంద్రంలో వరదలు సంభవించినటువంటి ప్రాంతా లలో సందర్శించి వారికి వారి డాక్టర్ల బృందం తోటి కలిసి హెూమియోపతి నివారణ మందులను పంపిణీ చేయడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద బాధితులకు సహస్ర ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగిందని ప్రతి ఒక్కరూ నివారణ మందులు తీసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎటువంటి సమస్య వచ్చిన ప్రజల వద్దకు సాగర ఫౌండేషన్ వస్తుందని ఈ సందర్భంగా వారు మాట్లాడడం జరిగినది ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకాని శివప్రసాద్ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ మహేష్ ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరీష్ కోఆర్డినేటర్ సీలివేరు సైదులు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట మల్టీస్పెషల్టీ హాస్పిటల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**సూర్య రాజంపేట**

రాజంపేట మల్టీస్పెషల్టీ హాస్పిటల్లో ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ముందుగా గణపయ్య వద్ద ఆశీర్వాదాలు తీసుకున్న అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. స్థానికులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా మల్టీస్పెషల్టీ ఆసుపత్రి వైద్యుడు సిద్ధరాములు మాట్లాడుతూ గణపతి బప్పా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఆరోగ్యం ఐశ్వర్యంతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వడ్డేపల్లి లో వైద్య ఆరోగ్య శిబిరం

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని వడ్డేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ంలో బుధవారం వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించా రు.నిజాంసాగర్ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రోహిత్ సూచనల మేరకు గ్రామంలో నిజాంసాగర్ వైద్య సిబ్బంది గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. గ్రామంలో సీజన ల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ రోహిత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎలిజబెత్, హెల్త్ అసిస్టెంట్ సాయిలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్, మాజీ ఉప సర్పంచ్ బొజ్జ అంజయ్య, ఆశా వర్కర్ సావిత్రి,, బాబా గౌడ్, లక్ష్మా గౌడ్, గూలసాయిలు, పారిశుద్ధ్య కార్మికుడు బ్యాగరి సాయిలు,లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల్లో పర్యటించనున్న ముఖ్యమంత్రి

## - ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి**

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ బుధవారం రోజున కామారెడ్డి పట్టణంలోని కౌండిన్య కాలనీ. జి ఆర్ కాలనీ. హౌసింగ్ బోర్డ్ కాలనీలో పర్యటించి వారి సమస్యలు తెలుసుకుని రేపు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిఈ కాలనీల లో పర్యటిస్తారని ముంపు బాధితుల సమస్యలు తెలుసుకుని వారికి సహాయ సహకారాలు



అందిస్తారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలో జరిగిన నష్టాన్ని అధికారుల ద్వారా తెలుసుకొనివారిని ఆదుకొని వర్షానికి కొట్టుకుపోయిన రోడ్లు మరియు బ్రిడ్జుల నిర్మాణానికి తక్షణమే నిర్మించడానికి కార్యాచరణ చేపట్టాలని అధికారులకు ఆదేశించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు సభ్యుల తో పాటు కాంగ్రెస్ నాయకులు రెవెన్యూ సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేట్ మండల ఎంఐఎఫ్ అధ్యక్షుడిగా నగేష్ నియామాకం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల ఎంఐఎఫ్ అధ్యక్షుడిగా ఇసాయిపేట నగేష్ ను ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ నియమించినట్లు ఎల్లారెడ్డి ఎంఐఎఫ్ మండల అధ్యక్షుడు సంతోష్ నాయక్ తెలిపారు. బుధవారం లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా నియమంపబడ్డ ఎంఐఎఫ్ మండల అధ్యక్షుడు నగేష్ ను లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్,ఎల్లారెడ్డి ఎంఐఎఫ్ మండల అధ్యక్షుడు సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అతనికి షాలువతో ఘనంగా సత్కరించారు.ఎంఐఎఫ్ మండల కమిటీ లెటర్ ప్యాడ్ అతనికి ను ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎంఐఎఫ్ మండల అధ్యక్షుడుగా నియమించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంఐఎఫ్ కమిటీలు లేని గ్రామాల్లో కమిటీలను నియమిస్తూ లింగంపేట్ మండలంలో మదన్మోహన్ యూత్ ఫోర్సును బలోపేతం చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ బుర్ర రామకృష్ణ గౌడ్,ప్రసాద్ గౌడ్, వాహబ్, రాజేశ్వర్ గౌడ్,రవి సెట్,శివలాల్,సిద్ధి రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అధిక వర్షాలు సోయపంట సంరక్షణ

**సూర్య వేల్పూర్**

అధిక వర్షాల వల్ల సోయపంటను సంరక్షించుకోవడానికి కొన్ని పద్ధతులను పాటించవలసి ఉంటుందని వ్యవసాయ వ్యవసాయ అధికారిని శృతి తెలిపారు. మడిలో నిలిచిన నీరును మురికి కాలువ ద్వారా బయటకు పంపాలని అలాగే నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉంటే వేరు కుళ్ళు ఆకుమచ్చ తల్లు ఆకులు వాడిపోవడం జరుగుతుందన్నారు ఇట్టి పంటకు ఎరువుల వినియోగం మల్టికే 13 -0 -4 ,5 గ్రాముల లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు. వర్షాలు తగ్గినా అనంతరం ఆకుమచ్చలు తుప్పు వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని వీటి నివారణ కొరకు కార్బండజిమ్ ఒక గ్రాము లేదా మాంకోజెబ్ 2.5 గ్రాముల ఒక లీటర్ నీరును కలిపి పిచికారి చేయాలని తెలిపారు.

## డీజే యజమానులపై కేసు నమోదు

**సూర్య- నవీపేట్**



అనుమతులు లేకుండా డీజే నిర్వహించిన వారిపై కేసులు నమోదు చేసి బైండ్ ఓవర్ చేసినట్లు నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలో గల నిజాంపూర్ గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి సౌండ్ పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించడంతో డీజే యజమానులు మట్టయ్యఫారం కు చెందిన ధరావత్ రమేష్, నందిపేట్ మండలం షాపూర్ కు చెందిన పుల్ల అరవింద్ లపై కేసులు నమోదు చేయడం జరిగిందని. గతంలో దారావత్ రమేష్ ను తాహాసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయగా అట్టి నిబంధనలు అతిక్రమించడంతో బుధవారం తాహాసిల్దార్ వెంకటరమణ వద్ద హాజరు పరిచి బైండ్ ఓవర్ చేయగా పూచీకత్తు నగదు 3 లక్షలు జప్తుకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. గణేష్ నిమజ్జన ఉత్సవలలో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా డిజే లు ఉపయోగించడం, మద్యం సేవించడం వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు ఎవరైనా పాలు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎస్ఐ తిరుపతి పాల్గొన్నారు.

# హెల్మెట్లను పంపిణీ చేసినందుకు అభినందించిన పోలీస్ కమిషనర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




గూపాన్ పల్లి గ్రామంలో కుమారి అద్విక పుట్టినరోజు సందర్భంగా 60 హెల్మెట్లను గ్రామ ప్రజలకు కుమారి ఆద్విక కుటుంబ సభ్యులు సామాజిక సేవలో భాగంగా పంపిణీ చేసినారు.ఇట్టి అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టిన అద్విక, వారి కుటుంబ సభ్యులను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఈ రోజు అద్విక, వారి కుటుంబ సభ్యులను జిల్లా పోలీస్ కార్యాలయానికి పిలిచి వారు చేపట్టిన మంచి కార్యక్రమాన్ని అభినందించి శాలువతో సన్మానించినారు. అలాగే నిజామాబాద్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా పుట్టినరోజు సందర్భంగా చేపట్టినటువంటి హెల్మెట్ల కార్యక్రమాన్ని అభినందించి, అలాగే మిగతావారు కూడా అద్విక తండ్రి అయినటువంటి బెన్ని చేపట్టిన కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకొని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించా లని తెలిపినారు. అదే విధంగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ద్విచక్ర వాహన దారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అదేవిధంగా వాహనదారులందరూ రోడ్డు నియమాలు పాటించి ప్రమాద రహిత నిజామాబాద్ గా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ట్రాఫిక్ ఏ.సి.పి మస్తాన్ అలీ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ SIP సంతోష్ రెడ్డి, కుమారి అద్విక కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ బందోబస్తు మధ్య నిమజ్జనం

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణం అనగానే వినాయక మండపాలకు వినాయక నవరాత్రి ఉత్సవాలకు భారీ విగ్రహాలను నిలిచి కొలపడమే కాకుండా అంగరంగ వైభవంగా చేయడంలో కామారెడ్డి పేరుగాంచింది అందరి నోటా బొంబాయి తర్వాత కామారెడ్డి లో ఘనంగా శోభాయాత్ర జరుగుతుంది అని ప్రజల అభిప్రాయం , పోలీసుల భారీ బందోబస్తు మధ్యన గణేష్ నిమజ్జన శోభాయాత్ర ఉత్సవాలు సుమారు మూడు నుండి నాలుగు రోజులపాటు జరుగుతాయని ఈ సందర్భంగా జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర తెలిపారు , మరియు పట్టణ పోలీసులు ,రూరల్ పోలీస్ సిబ్బంది బందోబస్తులో నిమగ్నమై భారీ బందోబస్తు మధ్యన గణేష్ శోభయాత్ర నిర్వహించి శాంతియుతంగా నిమజ్జనం కొనసాగాలని ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా నిమజ్జనం ప్రశాంతంగా జరగాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఏఎస్పి చైతన్య రెడ్డి ,సిఐ నరహరి, పోలీస్ సిబ్బంది తెలిపారు.

## ఆత్మీయ కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ సలహాదారులు పోచారం, కాసుల బాలరాజ్

**సూర్య. బీర్కూర్.**



మండల కేంద్రంలో ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి మరియు అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మాజీ ఎంపీటీసీ సందీప్ సోదరుడు గత 15 రోజుల క్రితం ద్విచక్ర వాహనం పైనుండి పడి మృతి చెందడంతో వారి కుటుంబానికి పరామర్శించి సంతాపం తెలియజేశారు. పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు దుంపల రాజు గత 15 రోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రావడంతో వారి ని పరామర్శించారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన తనను సంప్రదించాలని ఆయన తెలియజేశారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ రఘు, మండల పార్టీ అధ్యక్షుడు శంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, శశికాంత్, బసవరాజ్, అవారి గంగారం తదితరులు ఉన్నారు.

## వరద బాధితులను పరామర్శించిన ప్రభుత్వ సలహాదారు

**సూర్య కామారెడ్డి టౌన్**



బుధవారం రోజున ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ కామారెడ్డి లో గల హౌసింగ్ బోర్డు కౌండిన్య కాలనీ జి ఆర్ కాలనీ ప్రాంతాలను పర్యటించి వరద బాధితులను పరామర్శించి వారి యొక్క స్పష్ట నష్టాలను తెలుసుకున్నారు తక్షణమే ప్రభుత్వ పరంగా అన్ని సహాయ సహకారాలు అందుతాయని అధైర్య పడద్దని వారికి ధైర్యం నుంచి వారిని ఓదార్చారు., అదేవిధంగా ప్రభుత్వం నుండి నష్టపోయిన ప్రతి కుటుంబానికి 11 వేల రూపాయలు వారి యొక్క అకౌంట్లో జమ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పండ్ల రాజు గొడుగులశ్రీనివాస్ గంగాధర్ శ్రీనివాస్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో భారీ వర్షాలకు రోడ్లకు గండిపడటంతో మరమ్మత్తులు పూర్తి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా ఆయా మండలాలలో ఎక్కడి రోడ్డు అక్కడ కోతలు పడడంతో హుటాహుటిన ప్రభుత్వ ఆదేశాల మేరకు వాటిని రిపేరు చేసినట్లు జిల్లా పంచాయతీరాజ్ సిఈ రామ్ మోహన్ రావు, ఎస్ ఈ బావన్న , ఈ ఈ ఎన్ దుర్గాప్రసాద్, కామారెడ్డి డి ఈ స్వామి దాస్, ఎల్లారెడ్డి డి ఈ గిరి, లు కలిసి తమ సిబ్బందితో రాత్రి అనకా పగలనక ఆయా మండలాలలో తెగిపోయిన రోడ్లను తిరిగి మరమ్మత్తులు చేయించినట్లు వారు తెలిపారు. పూర్తిస్థాయిలో మరమ్మతులకు ఇంకా కొన్ని ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వాటికి అనుమతి రాగానే వాటిని కూడా పూర్తి చేస్తామని వారు తెలిపారు. అంతేకాకుండా యధాతధంగా రవాణా సౌకర్యాలు జరుగుతున్నట్లు వారన్నారు. వారం రోజులుగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శ్రమించి తెగిపోయిన రోడ్లను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సంజయ్, నరేష్, సందీప్, రోడ్లను తిరిగి పునరుద్ధరిచ్చినట్లు అధికారులు తెలిపారు.

## వినాయక మండపం వద్ద అన్నదానం

**సూర్య కామారెడ్డి టౌన్.**



నిజాంసాగర్ రోడ్డులో 35 వార్షికోత్సవం పురస్కరించుకొని శ్రీ శ్రీ ఆంజనేయ యువజన సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేయడం జరిగింది, సుమారు 35 సంవత్సరాల నుండి ఘనంగా వినాయకుని నిలిపి కొలుచుకుంటూ భక్తులకు అన్న ప్రసాదం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా గణేష్ మండలి సభ్యులు తెలియడం జరిగింది ఈ కార్యక్రమంలో తేలు శ్రీనివాసరావు నర్సింలు సత్యనారాయణ శ్రీనివాసు రాజేంద్రప్రసాద్ సాయి రాజేష్ నరేందర్ భాను కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు భక్తులు వారి సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య,లింగంపేట్**

నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖుర్దు,బ్రిడ్జి పంట పొలాలను పరిశీలించనున్నారని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.ఆయన బుధవారం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రతో కలిసి తాడ్వాయి మండలం ఎర్ర పహాడ్ వద్ద ముఖ్యమంత్రి





హెలికాప్టర్ దిగేందుకు స్థలాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి వచ్చే సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశించారు.మొన్న కురిసిన భారీ వర్షాల వల్ల లింగంపల్లి వద్ద బ్రిడ్జికి కలిగిన డామేజ్ ను చూపించేలా బాధ్యత తీసుకోవాలని ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థ సింహారెడ్డికి సూచించారు.అలాగే దెబ్బతిన్న వరి పంటలను జిల్లాలో నష్టపోయిన పంటల వివరాలు ముఖ్యమంత్రికి తెలపాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ముఖ్య మంత్రి పర్యటనను సాఫీగా జరిగేలా అన్ని శాఖల అధికారులు పనిచేయాలని పేర్కొన్నారు. వీరి వెంట బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చందర్,రెవిన్యూ పోలీస్ ఇరిగేషన్ ఆర్అండ్బి,వ్యవసాయ శాఖ, అధికారులు పాల్గొన్నారు

# ప్రభుత్వం నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

**-బిజెపి రాష్ట్ర నాయకుడు పైడి ఎల్లారెడ్డి డిమాండ్**

**సూర్య,లింగంపేట్**



మొన్న కురిసిన వర్ష బీభత్సానికి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు పైడి ఎల్లారెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఆయన బుధవారం లింగంపేట్ మండలంలోని పలు గ్రామాలను సందర్శించి అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతు కుటుంబాలను పరామర్శించి, ఇల్లు కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన వారికి పరిహారం అందిస్తూ,ఇల్లు కోల్పోయిన వాళ్లకి ఇందిరమ్మ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని అన్నారు.అనంతరం లింగంపల్లి ఖుర్దు ప్రాంతంలో వర్షాలకు కొట్టుకుపోయిన బ్రిడ్జిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్రావు,అసెంబ్లీ కన్వీనర్ లింగం రావు, లింగంపేట్ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు దత్తు రాములు, బిజెపి నాయకులు వడ్ల ఎల్లేశం, తిరుమల నరేష్, కొల అల్లూరి, మహేష్,సదాశివ నగర్ మండల అధ్యక్షుడు కుంట రాంరెడ్డి,మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ కు సిగ్నల్ ఇబ్బందులు

**సూర్య,లింగంపేట్**




లింగంపేట్ మండల ంలోని కోమటిపల్లి గ్రామంతో పాటు,పలు గ్రామాల్లో బుధవారం డీలర్లకు సిగ్నల్ రాక ఇబ్బందులు ఎదుర య్యాయయి.ప్రతి నెల ఇచ్చే రేషన్ బియ్యం పంపిణీకి సిగ్నల్ అంతరాయం కలిగింది.మొన్న కకురిసిన వర్షాల కారణంగా సిగ్నల్ వ్యవస్థ దెబ్బ తినడంతో గ్రామాల్లో రేషన్ బియ్యం పంపిణీకి తీవ్ర ఆటంకం ఏర్పడడంతో రేషన్ షాపుల వద్ద లబ్ధిదారులు గంటల తరబడి నిలబడిన సిగ్నల్ రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# కుంకుమార్చనలతో పూజించిన విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘ సభ్యులు

**సూర్య బీబీపేట**



మండల కేంద్రంలోని కాళి కామాత ఆలయం వద్ద విశ్వబ్రాహ్మణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం గణనాథుని వద్ద ఘనంగా కుంకు మార్చన పూజలు జరిపించి తదుపరి తీర్థ ప్రసాదాలను అందించిన తదుపరి 300 మంది భక్తులందరికీ అన్నదాన ప్రసాదాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ యూత్ అసోసియేషన్ సభ్యులు, కుంకుమార్చన పూజలో పాల్గొన్న మహిళ భక్తులు,కుల పెద్దలు పాల్గొనడం జరిగింది.

# అవసరమైన వసతులు కల్పిస్తాం

## - ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**సూర్య- నవీపేట్**



మండలంలో గల బినోల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బుధవారం సందర్శించారు. పాఠశాలను పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు అవసరమైన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల సంఖ్య పెంచినందుకు ఉపాధ్యాయులతో పాటు సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి 100 మీటర్ల పరుగు పందెంకు ఎంపికైన 6వ తరగతి విద్యార్థిని జంగిటి తేజస్విని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, జంగిటి రామచందర్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగ గా గణేష్ శోభాయాత్ర

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో బుధవారం రోజున పట్టణ ంలోని అన్ని కళాశాలలకు సంబంధించిన గణపతులన్నీ శోభాయాత్రగా నిమజ్జనానికి బయలుదేరి కళాశాల విద్యార్థులతో అధ్యాపకులు ఆటపాటలతో బ్రహ్మాండంగా భజన చేస్తూ పాటలు పాడుతూ గణేష్ ని కొలుస్తూ నిమజ్జనం శోభాయాత్ర పట్టణంలో కన్నుల పండుగ కొనసాగింది ఈ కార్యక్రమంలో అన్ని కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐదుగురు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ లను సన్మానించిన పోలీస్ కమిషనర్

**సూర్య ఇందూర్**




మాక్లూర్, నవీపేట్, మెండోరా, ముగ్పాలు, నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, కోటగిరి పోలీస్ స్టేషన్, లలో గల మొత్తం 15 హత్య కేసులలో 11 కేసులలో, నేరస్తులకు జీవిత కారగార శిక్ష పడేటట్లు కృషి చేసినారు. 04 కేసులలో పది సంవత్సరాలు జైలుశిక్ష పడేటట్లు కృషి చేసినారు. పలు పోలీస్ స్టేషన్లో గల హత్య కేసులలో నేరస్తులకు జీవిత కారాగార శిక్ష పడేటట్లు కృషి చేసిన డిస్ట్రిక్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్ రెడ్డి, లక్ష్మీ నరసయ్య డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్, వసంత్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ , రాజారెడ్డి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారు , శ్యామ్ రావు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, వీరందరిని పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు పోలీస్ కమిషనర్ సన్మానించడం జరిగింది

# బాధిత కుటుంబానికి చేయూత

**సూర్య బీబీపేట**



చెరువులో పడి చనిపోయిన ఎల్ల బోయిన సాయి అనే వ్యక్తి యొక్క కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేదని. మీకు తోచిన సహాయం చెయ్యండి అని సాయి పెద్దమ్మ ఫోన్ ద్వారా SSC 2001-2002 బ్యాచ్ మిత్రుడికి అడగగా. SSC బ్యాచ్ మిత్రులు చనిపోయిన సాయి కుటుంబానికి 50 కిలోల బియ్యం నిత్యావసర వస్తువులు ఇచ్చి వారికి మనో ధైర్యం చెప్పడం జరిగింది . ఇలాగే యువత ముందుకు వచ్చి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని మన చిన్న సహాయమే కష్టాల్లో ఉన్నవారికి పెద్ద సహాయంగా భావిస్తారు కాబట్టి యువత ముందుకు రావాలనీ బీబీపేట ZPHS (Boys) SSC 2001-2002 బ్యాచ్ మిత్రులు మీడియా ద్వారా యువతకు సందేశం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మిత్రులు కపిల్, విశాల్, రాజు, మంగలి స్వామి, దోర్నాల రమేష్, మహమ్మద్ రషీద్, మోత్కూరి శ్రీకాంత్, చందుపట్ల సాయిబాబా, తుడుపునూరి సంతోష్, మద్దూరి సాకలి స్వామి, సాకలి శ్రీనివాస్ ఇస్సానగర్, బిక్షపతి జనగామ శ్రీకాంత్ గౌడ్ , కుర్ల రాజు, తొడుపునూరి రవి, మెడికల్ నరేష్, మల్కాపూర్ సిరిగద స్వామి, మహమ్మద్ ఆసిఫ్ ,వడ్నాల రవి గారు వారి కుటుంబ సభ్యులకు సామాగ్రిని అందజేయడం జరిగింది.

# ఘనంగా వినాయక నిమజ్జనం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పరుమళ్ళ గ్రామంలో బుధవారం గణపతి నిమజ్జనాన్ని యువకులు ఘనంగా నిర్వహించారు.గత ఎనిమిది రోజులుగా పూజలు అందుకున్న గణనాథులను గ్రామంలో పలు యూత్ సభ్యులు డీజే సప్పులతో,డప్పు వాహిద్యాల మధ్య యువకులు, నృత్యాలు చేస్తూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా గణనాథులను ఊరేగిస్తూ గ్రామంలో ఉన్న చెరువులో భక్తిశ్రద్ధలతో గణనాథులను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో యువకులు,గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గంగపుత్ర వినాయకుని వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పి,ఎ,సి,ఎస్ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఏడవ వార్డు పరిధిలో గంగపుత్ర వినాయ క మండలి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్ర మంలో పీ ఏ సి యస్ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు. గంగపుత్ర వినాయక మండలి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగపుత్ర వినాయక సంఘం సభ్యులు సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్ ను శాలువాతో సత్కరించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు నాయకులు కుక్కల ప్రశాంత్, సతీష్, బాల్ రాజ్ , బెస్త సాయి బాబా,బెస్త రాజు, బెస్త సతీష్ పాల్గొన్నారు

# భారీ వర్షాలకు ఇల్లు కోల్పోయిన బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన

**- బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బుధవారం బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి బాధితులను పరామర్శించారు భారీ వర్షాలకు దెబ్బతిన్న ఇండ్ల ను , కూలిన ఇండ్ల ను పరిశీలించారు బాధితులను ఓదార్చారు వారికి బిజెపి పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు అనంతరం బాధితులకు నిత్యావసర వస్తువులు అందజేశారు ఆయన వెంట బిజెపి పట్టణ అధ్యక్షుడు ఆ దివిటీ రాజేష్ మహిళ నేతలు హేమ రెడ్డి,సుజాత శ్రీనివాస్, వంగపల్లి కాశీనాథ్ తోపాటు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు